epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 96 | మంగళవారం | 20.08.2024

## సోదర ప్రేమకు ప్రతీక

# రాఖీ

## ఘనంగా రాఖీ పౌర్ణమి

- ఆడపడుచుల రాకతో కలకలలాడిన ముంగిళ్లు

2లో..





అన్నా చెల్లెళ్ల ఆత్మీయత, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ. అమ్మలోని అనురాగం.. నాన్నలోని ప్రేమ కలగలిపిన బంధం ఇది. అన్నా, తమ్ముళ్లకి రాఖీ కట్టి నిత్యం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని అక్కా చెల్లెళ్లు కోరుకుంటారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆడపడుచులు తమతమ పుట్టినింటికి తరలి వచ్చిన సోదరులకు రాఖీలు కట్టారు. ఆడబిడ్డల రాకతో ఇండ్లన్నీ కలకలలాడాయి.

- మన చౌరాస్తా, జనాగామ

ఆర్జీకార్ మెడికల్ కాలేజీ, కోల్‌కతాలో జరిగిన యువ వైద్యురాలి అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఎంజీఎంలో జూడాలు చేపట్టన నిరసన దీక్షలు ఆరవ రోజుకు చేరాయి. రాఖీ పౌర్ణమి నాడు కూడా నిరసనను కొనసాగించిన జూడాలు దీక్ష శిబిరంలోనే రాఖీలు కట్టుకుని అక్కడే కూర్చున్నారు.

## ధర్నా శిబిరంలోనే

# రాఖీ వేడుకలు

- జూనియర్ డాక్టర్లకు మద్దతు తెలిపిన పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని

4లో..



3లో..

## గోదావరి జలాలతో చెరువులను నింపాలి




RIZWAN BASHA SHAIK, I.A.S.
Collector & District Magistrate, Jangaon Dist.

















Local News



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి చెందిన కె. నరేందర్, వ్యవసాయ శాఖకు సంబంధించి రైతు రుణ మాఫీ కోసం సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. కుందారం గ్రామానికి చెందిన గంగసాని రంజిత్ రెడ్డి రెవెన్యూ శాఖకు సంబంధించి తమ 14 ఎకరాల 20 గుంటల భూమిని అక్రమంగా కౌలు పేరుతో సాగు చేస్తున్నందున భూదురాక్రమణ కింద తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నమలిగొండ గ్రామానికి చెందిన నిమ్మ వెంకట్ రెడ్డి, ఉరుమడ్ల బుచ్చమ్మ, పెద్దపుంద్ర వెంకట రెడ్డిల ఇళ్లపై నుంచి విద్యుత్ సర్వీస్ లైన్ లను తొలగించాలని జనగామ విద్యుత్ ఎస్ఈకి ఆర్జీ ద్వారా కోరారు. ఖిలాషాపూర్‌కు చెందిన విద్యా సాగర్ రెవెన్యూ శాఖకు సంబంధించిన తమ 5 గుంటల భూమిని అక్రమంగా చేసుకున్న పట్టా గురించి వినతిపత్రం అందజేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు 10 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓలు కొమురయ్య, వెంకన్న, డిఆర్‌డిఓ వసంత, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జంధ్యాల పౌర్ణమి

**చేర్యాల, మన చౌరాస్తా :** స్థానిక మార్కండేయ ఆంజనేయ స్వామి దేవాలయంలో జంధ్యాల పున్నమిని పురస్కరించుకొని గాయత్రి యజ్ఞోప జంధ్యాల కార్యక్రమాన్ని సోమవారం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు మహేష్ ఆధ్వర్యంలో పద్మశాలి సమాజం పెద్దలు, పద్మశాలి కుల బాంధవుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరు జంధ్యాలను వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం అధ్యక్షుడు దూడెం వెంకటేశం,జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య, కార్యదర్శి మలిపెద్ది వెంకటేశం, కోశాధికారి నాగుల వెంకటేశం,కౌన్సిలర్ ఆడెపు నరేందర్, శంకర్,తోట రవీందర్, ఇప్పకాయల మల్లేశం, కుడిక్యాలా నరేష్, ఆడెపు శ్రీను,వేముల పుండరీకం,మలిపెద్ది రాంచంద్రం తో పాటు పద్మశాలి బాందవులు పాల్గొన్నారు.



## జూనియర్ డాక్టర్‌పై దాడిని ఖండిస్తున్నా

**హనుమకొండ, మన చౌరాస్తా :** రక్షించే వైద్యులకు ఇలాంటి ఘటనలు చోటు చేయడం హేయమైన చర్య అని , కోల్‌కత్త లోని ఆర్‌జికర్ హాస్పిటల్‌లో పిజిటి డాక్టర్ మౌమితా దేబ్‌నాథ్ దారుణ హత్య, అత్యాచారం వెనుక ఉన్న నేరస్థులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. దోషులకు ఉరిశిక్ష విధించాలని అన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించే గౌరవప్రదమైన వైద్య వృత్తిలో కొనసాగుతున్న మౌమితా దేబ్‌నాథ్ కి ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని వేణుగోపాల్ గౌడ్ వాపోయారు. దేశంలో ప్రతి మహిళకు అన్ని విధాలుగా రక్షణ చర్యల కోసం ప్రభుత్వాలు మరింత కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు.

# రుణమాఫీ వినతుల కోసం అధికారుల నియామకం

**జనగామ, మన చౌరాస్తా :** రైతులు రుణమాఫీపై వినతులు అందించేందుకు ప్రతి మండలంలో ఒక వ్యవసాయ శాఖ అధికారిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. జనగామ మండలం కు కరుణాకర్ 7288894739, బచ్చన్నపేటకు విద్యాకర్ రెడ్డి 7288894741, నర్మెట్టకు సంతోషి 7288894742, తరిగొప్పులకు బీనా 7288894738, పాలకుర్తికి పరశురాం7288894732, కొడకండ్లకు విజయ్ రెడ్డి 7288894737, దేవరుప్పలకు సంతోష్ 8096116885, స్టేషన్‌ఘన్‌పూర్‌కు చంద్రన్ కుమార్7288894727, చిల్పూర్‌కు వినయ్ కుమార్ 8247637915, జఫర్‌గడ్‌కు శిరీష 7993368101, రఘునాథపల్లికి శ్రీనివాసరెడ్డి7288894730, లింగాల ఘనపూర్ కు వెంకటేశ్వర్లు 7288894731 వ్యవసాయ శాఖ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జనగామ, రఘునాథపల్లి మండలాలలో వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలోనూ, మిగతా మండలాలలో రైతు వేదిక లోనూ అధికారులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి రైతు యొక్క సమస్యను పరిష్కరించే వరకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని రైతులు ఈ విషయమై సంబంధిత అధికారులని మండలాలలో కలిసి వినతులు అందించాలన్నారు. అదేవిధంగా కెనరా బ్యాంక్ నవాబుపేట, జనగామ బ్రాంచ్ లలో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనగామ బ్రాంచ్ లోను సాంకేతిక కారణములతో రైతుల పేర్లు రుణమాఫీ లిస్టులో రానందున వారి పేర్లను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు.




# జిల్లాలోని చెరువులను గోదావరి జలాలతో నింపాలి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో ఉన్న చెరువులను గోదావరి జలాలతో నింపాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవని కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, చెరువులలో నీళ్లు లేక వ్యవసాయ బావులు, బోర్లు ఎండిపోతున్నాయని ఆదేవన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గోదావరి జలాలతో చెరువులను నింపాలని కోరారు.

# రుణ మాఫీ ర్యాలీని సక్సెస్ చేయాలి

చేర్యాల, మన చౌరాస్తా : సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణ మాఫి చేసిన సందర్బంగా నేడు (మంగళవారం ) జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల ప్రకారం చేర్యాల పట్టణంలో చేపట్టే ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మంచాల చిరంజీవులు, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్ కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గాంధీ సెంటర్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, బైక్ లతో రైతులు ర్యాలీ నిర్వహించిన అనంతరం సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా పాలాభిషేకం ఉంటుందని అన్నారు. ఉదయం 10.30 నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కమిటీ సభ్యులు అందరు హాజరు కావాలని వారు కోరారు.




## ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా మోహన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ ఫొటోగ్రఫీ 2024 పోటీలో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఈనాడు ఫొటో గ్రాఫర్ మోహన్ ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మోహన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన జర్నలిస్టులు మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

– మన చౌరాస్తా, జనగామ

# ధర్నా శిబిరంలోనే జూడాల రాఖీ వేడుకలు

- **మద్దతు తెలిపిన పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని**
- **ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళా జూనియర్ డాక్టర్లు**

**వరంగల్ , మన చౌరాస్తా :** ఆర్జీకార్ మెడికల్ కాలేజీ, కోల్‌కతాలో జరిగిన యువ వైద్యురాలి అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఎంజీఎంలో జూడాలు చేపట్టన నిరసన దీక్షలు ఆరవ రోజుకు చేరాయి. మద్దతుగా పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దీక్ష శిబిరానికి చేరుకొని జూడాలకు మద్దతు ఇచ్చారు. ఎంజీఎం లోని సమస్యల పరిష్కారం వేగవంతం చెయ్యాలి అని సూపరింటెండెంట్ డా. మురళికి ఆదేశాలు ఇచ్చారు. కేఎంసీ లోని రోడ్లు కూడా వారం లోపు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు, సూపరింటెండెంట్ కు, పోలీసులకు, జూనియర్ డాక్టర్లకు రాఖీ కట్టిన మహిళా జూనియర్ డాక్టర్లు. స్త్రీల రక్షణ కై ప్రతిజ్ఞ చేసిన వైద్యులు. ఎంజీఎంలో సెక్యూరిటీ సమస్యలకు సంబంధించి డీఎస్పీ కి భద్రత మెరుగుపరుచాలి అని వారు ఆదేశాలు ఇచ్చారు. జూడాలు బాధిత మహిళకు దోషులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కేంద్రం రక్షణ చట్టం అమలు చేసేవారకి దీక్షని విరమించం అని వారు తేల్చిచెప్పారు.




**WANTED** **విలేకరులు కావలెను**




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

**సెల్ : 9676400812**

## కాంట్రవర్సీ క్వీన్

# కంగన

**మన చౌరాస్తా, సినిమా :** నేను కాంట్రవర్సీలకు దూరంగా ఉంటాను.. వాటివాల్లే నా కెరీర్ ఇలా మారిపోయిందంటూ ఆ మధ్య స్టేట్‌మెంట్ ఇచ్చారు కంగన రనౌత్. కానీ ఆ కాంట్రవర్సీలే లేకపోతే అసలు కంగనకు కెరీరే లేదనేవాళ్లు ఉన్నారు. కొన్నాళ్లుగా ఆమె మార్క్ సినిమాలు మిస్ అవుతున్నారు ఫ్యాన్స్. అలాంటి వాళ్ల కోసమే మళ్లీ వచ్చేసారు ఎంపీగారు. మరి కంగన ఫ్యూచర్ ప్లాన్ ఏంటి..? బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ అనగానే ముందుగా గుర్తుకొచ్చే పేరు కంగనా రనౌత్. ఒకప్పుడు వరసగా విజయాలతో పాటు నేషనల్ అవార్డులు కూడా సొంతం చేసుకున్న ఈ బ్యూటీ.. కొన్నాళ్లుగా ఫామ్‌లో లేరు. కెరీర్ పరంగా ఎలా ఉన్నా.. పర్సనల్‌గా మాత్రం సక్సెస్ అయ్యారు. రాజకీయాల్లోకి వెళ్లి ఎంపీ కూడా అయ్యారు. ప్రస్తుతం ఎమర్జెన్సీ సినిమాతో వచ్చేస్తున్నారు. నిజానికి ఎమర్జెన్సీ సినిమా ప్రకటించినప్పటి నుంచే కంగనకు కష్టాలు తప్పట్లేదు. అయినా కూడా ఆస్తులు అమ్ముకుని మరీ.. స్వీయ దర్శకత్వంలో ఈ సినిమాను తీసుకొస్తున్నారు. ఏడాది కిందే విడుదలవ్వాల్సిన ఎమర్జెన్సీ సినిమాకు అనుకోని అడ్డంకులు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. ఇది చూసాక ఎందుకు వాయిదా పడిందో అర్థమైపోతుంది. సెప్టెంబర్ 6న ఎమర్జెన్సీ విడుదల కానుంది. ఇండో, పాకిస్తాన్ టైమ్‌లో ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాలు.. చీకటి రోజులుగా పిలువబడే 'ఎమర్జెన్సీ' టైమ్ గురించి ఇందులో చూపిస్తున్నారు. అధికార పార్టీలో ఉన్న కంగనకు ఎమర్జెన్సీ రిలీజ్ చేయించుకోవడం పెద్ద విషయం కాకపోవచ్చు. మొత్తానికి చూడాలిక.. ఎమర్జెన్సీ విడుదల తర్వాత ఎన్ని సంచలనాలు రేపుతుందో..?